

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 3 జనవరి 2026








# కోడెగిత్తల జోరు..

- కొత్తశామబట్లలో జల్లికట్టు సంబరాలు
- ముందే వచ్చిన సంక్రాంతి
- పలువురికి స్వల్ప గాయాలు

## యువత బేజారు..

**చంద్రగిరి, మేజర్ న్యూస్** సంక్రాంతి పండుగకు జరుగు జల్లికట్టు సంబరాలు చంద్రగిరి మండలంలో ముందే వచ్చాయి. శుక్రవారం చంద్రగిరి మండలం కొత్తశానంబట్ల గ్రామంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జల్లికట్టు సంబరాలు జరపడం ఆనావాయితి. కాని కొత్త శానంబట్లలో మాత్రం న్యూ ఇయర్ ను పురస్కరించుకొని జనవరి 1వ తేది జరపడం ఆనవాయితీ. గ్రామంలో యువకుల మధ్య మనస్పర్ధలు రావడంతో నూతన సంవత్సరం రోజు జల్లికట్టు జరపలేదు. శుక్రవారం అత్యంత వైభవంగా గ్రామంలో జల్లికట్టు వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పశువుల కొమ్ము లను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొనేందుకు అనేక ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హజరైయ్యారు. పండుగను

మిగతా 5లో..



ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలు తప్పవు

- సేవల్లో లోపం ఉంటే శాఖాపరమైన చర్యలు ఖాయం
- ఓపీ పెరగాలి డేటా లాగిన్‌లో తప్పులు సహించం
- గుడిపాల పీహెచ్‌సీలో కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకస్మిక తనిఖీ

**గుడిపాల, మేనేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగి మా బాధ్యత. సేవాభావం లేకుండా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రజల ఆరోగ్యంతో రాజీపడేది లేదు, అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం గుడిపాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సుదీర్ఘంగా పరిశీలిస్తూ వైద్య సిబ్బందితో నేరుగా మాట్లాడారు. ఓపీ పెంచడం మీ బాధ్యత కలెక్టర్ సంజీవని కార్యక్రమం కింద నమోదవుతున్న ఓపీ వివరాలను పరిశీలించిన కలెక్టర్, ఓపీ శాతం ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన సేవలు అందితేనే ప్రజలు వస్తారు. ఓపీ పెంచడం వైద్య సిబ్బంది ప్రథమ బాధ్యత" అని స్పష్టంగా చెప్పారు.

వివరాలు 4లో

## జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణకు చర్యలు

గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369గా కనీస మద్దతు ధరగా నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వేంకటేశ్వర్

4లో..







### సామాన్య భక్తులకు 8వ తేదీ వరకు

# పూర్తిస్థాయిలో సర్వదర్శనం

- టిటిడిలోని అన్ని విభాగాల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు.
- భక్తులు సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలి టీటీడీ అదనపు ఈఓ

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులను జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు పూర్తిస్థాయిలో సర్వదర్శనంలో అనుమతిస్తున్నట్లు టిటిడి అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని క్యూలైన్లు, వైకుంఠం

మిగతా 8లో..

## అభివృద్ధికి పారదర్శకంగా అనుమతులు మంజూరు చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్.** జిల్లాలో వివిధ రంగాల పారిశ్రామిక అభివృద్ధికి పారదర్శకంగా అనుమతులు మంజూరు చేయాలని వివిధ శాఖలకు చెందిన అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి

మిగతా 5లో..



### ఏపీఎస్పీడీసీఎల్‌లో 46 మందికి

# పదోన్నతులు..

చీఫ్ ఇంజనీర్లుగా కృష్ణారెడ్డి, సంపత్ కుమార్ సూపరింటెండింగ్ ఇంజనీరుగా రవికుమార్ ఉత్తర్వులు జారీ చేసిన సిఎండి

**తిరుపతి,సిటీ మేజర్ న్యూస్:** ఏపీ ఎస్పీడీసీఎల్‌లో 46 మంది ఉద్యోగులకు పదోన్నతి కల్పిస్తూ ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న ఎం. కృష్ణారెడ్డికి చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) గానూ, శ్రీసత్యసాయి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కే.సంపత్ కుమార్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (క్వాలిటీ కంట్రోల్ అండ్ ప్లానింగ్) గానూ పదోన్నతి కల్పించారు. అదేవిధంగా

మిగతా 2లో..

## ఏపీఎస్పీడీసీఎల్‌లో 46 మందికి పదోన్నతులు..

మొదటిపేజీ తరువాయి

తిరుపతి సర్కిల్ ఎంఆర్ టి విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్న పి. రవికుమార్ కు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎంక్వైరీ అండ్ అసెస్మెంట్) గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా నెల్లూరు సర్కిల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కె.వెంకట పవన్ కుమార్ కు తిరుపతి ఎంఆర్ టి విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదోన్నతి కల్పించారు. వీరితోపాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న సి.హరి ప్రసాద్, సి.విజయ వెంకటేష్ లకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గానూ, జూనియర్ ఇంజనీర్ స్థాయి నుంచి అసిస్టెంట్ ఇంజనీర్లుగా 28 మందికి, గ్రాడ్యుయేట్ జూనియర్ ఇంజనీర్ నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా 6 మందికి, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ నుంచి పర్సనల్ ఆఫీసర్లుగా నలుగురికి,జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్లుగా ఇద్దరికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రైతులకు పాస్ బుక్కులు పంపిణీ



**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** పాలసముద్రం మండలంలోని ఆముదాల పంచాయతీలో శుక్రవారం నాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ మండల అధ్యక్షుడు తాళ్లూరి శివ నాయుడు ఆదేశాలతో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్ రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు బుక్కులను రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు ఒక భద్రత ఏర్పడుతుందని అన్నారు గత ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బంది ఇబ్బంది పడ్డారన్నారు ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పాస్ బుక్కుల్లో ఏమైనా పొరపాట్లు ఉంటే ఇక్కడ రెవెన్యూ అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గురవప్ప వీఆర్వో శీను టిడిపి నాయకులు రోసి నాయుడు శీను మండడి రైతులు పాల్గొన్నారు.

## బొజ్జల బృందమ్మకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాత ృమూర్తి బొజ్జల బ ృందమ్మ కు శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నేత నింద్ర సుధాకర్ 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిటీలో సీఎండీ సభ్యుడిగా ఉండడం హర్షనీయం..

- మూడో పార్టీ విధానాన్ని రద్దు చేయాలి
- సీఎండీకి ఏపీఇసిఇఉ విజ్ఞప్తి



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిశీలించేందుకు 2025 అక్టోబర్ 27న ఏర్పాటుచేసిన కమిటీలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఉండడం హర్షణీయమని, తద్వారా కార్మికుల్లో గట్టి ఆశను కలిగించిందని ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ అభిప్రాయపడ్డారు. గురువారం నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని అసోసియేషన్ నాయకులతో వెళ్లి సీఎండీని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎండీతో సుధాకర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలు సీఎండీ ఉండడం ఆనందంగా ఉందని, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఆయన కృషి చేస్తారని నమ్మకం ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన సీఎండీ మాట్లాడుతూ..కచ్చితంగా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని 3045 రాష్ట్ర కమిటీ తరపున హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని సుధాకర్ అన్నారు.

# మా భూమి తాలూకు ప్రొసీడింగ్స్ ఇప్పించండి..

అధికారులకు భూ యజమానుల వేడుకోలు





**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం ల్యాండ్ పోలింగ్ విధానం ద్వారా తమ పూర్వీకుల నుండి సంక్రమించిన రెండు ఎకరాల 36 సెంట్ల భూములను తీసుకుంది. ఇప్పటి వరకు తమకు ప్రొసీడింగ్స్ రాలేదు. ఎమ్మార్వో, ఆర్డీవో అధికారులు స్పందించి ప్రొసీడింగ్స్ ఇప్పించాలని శెట్టిపల్లికి చెందిన పిడి లక్ష్మమ్మ, భర్త లేట్ పిడి.గురవయ్య కుమారులు పిడి.మునిరాజా,పిడి.వెంకటరత్నం,పిడి.వాసు,కు మార్తెలు వసంత, స్వర?కుమారిలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. శెట్టిపల్లి గ్రామ లెక్క ఖాతా ఖాళల సర్వేనెంబర్ 468/1 నందు ఏ 0.79 సెంట్లు,468/3 నందు ఏ0.64 సెంట్లు,468/5 నందు ఏ0.44 సెంట్లు అలాగే సర్వేనెంబర్ 468/6 నందు 0.49 సెంట్లు తో కలిపి మొత్తం ఏ 2.36 ఎకరాల భూమిలో తాము వ్యవసాయం చేసుకుంటూ సంపూర్ణ హక్కులను కలిగి ఉన్నామన్నారు. ఈ భూమిని తమ తల్లి లక్ష్మమ్మ మరియు పెద్దతల్లి వార్గాల సుబ్బమ్మ తమ ఐదుగురికి సమానంగా హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. అయితే గత కొన్నేళ్లుగా ప్రభుత్వం వారు శెట్టిపల్లి గ్రామంలోని వివిధ సర్వే నెంబర్లలోని భూములను ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వానికి 70 శాతం, భూమి యజమానికి 30 శాతం ఇచ్చే విధంగా రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.అయితే గత నాలుగేళ్లుగా తాము అధికారుల చుట్టూ తిరుగుతున్నా,తమకు దక్కాల్సిన వాటా ఇప్పటివరకు రాలేదన్నారు.కలెక్టర్ గారి ద ృష్టికి ఈ విషయం తీసుకెళితే ఆర్డీవోను కలవాలన్నారు.ఆర్డీఓ ను కలవగా ఎమ్మార్వో నుంచి తమకు సమాచారం రాలేదన్నారు.ఈ విషయంపై పలుమార్లు ఎమ్మార్వో ను కలిసినా ఈరోజు రేపు అంటూ దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి ఎమ్మార్వో,ఆర్డీవో లకు ఆదేశాలిచ్చి తమకు రావలసిన ప్రొసీడింగ్స్ ను ఇప్పించాల్సిం దిగా వారు చేతులెత్తి వేడుకున్నారు.

# రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలు పంపిణీ



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకం ను రైతులకు ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ్ పిళ్లై శుక్రవారం సచివాలయం నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండలంలో రి సర్వే పూర్తి అయిన ముద్ది కుప్పం చొక్కామడుగు పుల్లూరు పాతపాలెం రెవిన్యూ గ్రామాలలో రాజముద్రతో ముద్రించబడిన భూ యజమాని పట్టాదారు పాసు పుస్తకమును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభల ద్వారా రైతులకు పంపిణీ చేశామని వీటిని జనవరి 9వ తేదీ వరకు మిగిలిన గ్రామాలలో విఆర్ఓ ద్వారా అందించబ డుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, బాలాజీ నాయుడు, భాస్కర్ నాయుడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం ఆత్మకు ఆహారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఒత్తిడిని జయించి ఆత్మకు ఆహారంగా ధ్యానం పనిచేస్తుందని, ఇది సర్వ రోగ నివారిణి అని రాంచికి చెందిన యోగ సత్సంగ్ సమాజం ఉపాధ్యక్షులు స్వామి స్మరణానంద తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీ, యోగోద సత్సంగ ధ్యాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో "ధ్యానం ఒత్తిడి ఆందోళన కలవరానికి విరుగుడు" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసాన్ని శుక్రవారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఎన్ రజిని అతిథిని సభకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా స్వామి స్మరణానంద ముఖ్యఅతిథిగా హాజరై ధ్యానం ఒత్తిడి, ఆందోళన కలవరానికి ఉత్తమమైన విరుగుడు అని, ధ్యానం ఆత్మకు ఆహారం వంటిదని తెలిపారు. ధ్యానం ద్వారా శాశ్వత ఆనందాన్ని పొందడంతో పాటు సచ్చిదానందం సత్య,చైతన్య,ఆనందం అనుభూతిని పొందవచ్చని పేర్కొన్నారు. ఆత్మను పోషించుకోవడానికి ధ్యానం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ తనలోని దైవత్వాన్ని అనుభవించగలరని తెలిపారు. విద్యార్థులు మంచి జీవితం కోసం క్రమం తప్పకుండా ధ్యానం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ కె.ఉష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి చంద్రబాబునాయుడు



**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** రైతుల పక్షపాతి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు ఆయన శుక్రవారం నాడు మండలంలోని నెల్లేపల్లి పంచాయతీ పరిధిలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి అనగాన సత్యప్రసాద్ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు బుక్కులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో జగన్ ఫోటో ఉన్న పాస్ బుక్కులను రైతులకు పంపిణీ చేసి రైతులను గందరగోళానికి గురి చేశారని అదే కాకుండా రీ సర్వేలో అనేక తప్పులు జరిగాయని అన్నారు వీటన్నిటిని ద ృష్టిలో ఉంచుకొని రైతులకు అన్యాయం జరగకూడదని ప్రభుత్వం రాజముద్ర తో కూడిన పాస్ బుక్కులను రైతులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు వీటిలో ఏమైనా పొరపాట్లు ఉంటే రెవిన్యూ సిబ్బందికి తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తారని అన్నారు రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు అని ఆయన అన్నారు కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు చొప్పున విరాళం శుక్రవారం అందింది. హైదరాబాద్ కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10 లక్షలు శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ. 10లక్షలు బాలాజీ ఆరోగ్యం వరప్రసాదిని స్కీంకు డీడీలను అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డిడిలను టిటిడి చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన రెయిన్బో స్కూల్ అధినేత ఖాన్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర సందర్భంగా సూర్య నేటి దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరించిన అతాఉల్లా ఖాన్. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రికకు, యాజమాన్యానికి పాత్రికేయ సిబ్బందికి రెయిన్బో పాఠశాల తరపున నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై ధర్మారెడ్డి :** సూర్య నేటి దినపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన రేణిగుంట అర్బన్ ఎస్ఐ, ధర్మ రెడ్డి. శుక్రవారం రేణిగుంట పోలీస్ స్టేషన్లో , ఎస్సై శ్రీకాంత్ , రేణిగుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మురళీమోహన్ రాయల్ కందుకూరి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎస్సై ధర్మారెడ్డి మాట్లాడుతూ వాస్తవ కథనాలతో ముందుకెళుతున్న సూర్య నేటి దినపత్రిక యాజమాన్యానికి పాత్రికేయ సిబ్బందికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.



**సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన వి.బి.ఆర్ కళాశాల అధినేత విజయ భాస్కర్**



సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన విబిఆర్ కళాశాల అధినేత విజయ భాస్కర్ యాదవ్ శుక్రవారం వి.బి.ఆర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవ కథనాలతో ప్రజల్లోకి వస్తున్న సూర్య నేటి దినపత్రిక క్యాలండర్ ఆవి ష్కరించడం చాలా ఆనందంగా ఉంద న్నారు. అలాగే సూర్య దినపత్రిక యాజ మాన్యానికి పాత్రికేయ సిబ్బందికి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిఎస్పీ శ్రీనివాసరావుని కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కందుకూరి మురళి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట డిఎస్పీ శ్రీనివాస రావుని మర్యాదపూర్వకంగా కలిసిన రేణిగుంట ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి మురళి మోహన్ రాయల్. ముందుగా ఆయనకు పుష్పగుచ్చ అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనలతో శుక్రవారం ముచ్చివేలు సచివాలయంలో బోడవారిపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు పొలాల యొక్క పాస్ పుస్తకాలు అందించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి మండలం పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ జగన్ .మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమాకాంత్, వీఆర్వో పూర్ణిమ. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి యూనిట్ ఇంచార్జ్ చరణ్, చెలికం శ్రీకాంత్ రెడ్డి పవన్ రాయల్, సుబ్బు రాయల్, మల్లికార్జున్, నరసయ్య. పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# సంతబైలులో పారిశుద్ధ్యం పనులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని సంతబైలు గ్రామంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరిగాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త కుప్పలు, పేడ దిబ్బలను తొలగించారు. కార్యక్రమంలో సంతబైలు సర్పంచ్ రాజేశ్వరి పెద్దిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, ప్రజలు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్ నిర్బంధ మత్స్యకారుల విడుదలకు కేంద్రం తక్షణ జోక్యం చేసుకోవాలి : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది మత్స్యకారులను బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ నిర్బంధించిన ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖా మంత్రి డా.జైశంకర్‌కు, అలాగే బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లేఖలు రాసి తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు. విజయనగరం జిల్లాకు చెందిన మత్స్యకారులు గత ఏడాది అక్టోబర్ 21న బంగాళాఖాతంలో పశ్చిమ బెంగాల్ తీరానికి సమీపంలోని మిడ్ సీ ప్రాంతంలో చేపల వేటకు వెళ్లిన సమయంలో అనుకోకుండా సముద్ర సరిహద్దులు దాటిన కారణంగా బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ సిబ్బంది వారిని వారి మత్స్యకార పడవతో సహా అదుపులోకి తీసుకున్నట్లు ఎంపీ లేఖలో ప్రస్తావించారు. ఈ మత్స్యకారులు సంప్రదాయ వ ృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారని, వారి నిర్బంధం కారణంగా కుటుంబాలు తీవ్రమైన మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి నేర ఉద్దేశం లేదని, సాధారణ మత్స్యకార కార్యకలాపాల సమయంలో జరిగిన అప్రమ త్తత లోపమే ఇందుకు కారణమని ఎంపీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ సముద్ర చట్టాలను అనుసరిస్తామని బంగ్లాదేశ్ కూడా సంతకం చేసిన దేశమని, ఆ చట్టంలోని ఆర్టికల్ 73.2, 73.3 ప్రకారం మత్స్యకారులతోపాటు వారి పడవను వెంటనే విడుదల చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అంతర్జాతీయ చట్టాలు, మానవతా దృక్పథాన్ని పరిగణనలోకి తీసుకుని తొమ్మిది మంది భారతీయ మత్స్యకారులను వారి పడవతో సహా త్వరితగతిన విడుదల అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే బంగ్లాదేశ్ లోని భారత హైకమిషన్ బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరపాలని తిరుపతి ఎంపీ కోరారు.

# రీ-సర్వేతో రైతులకు భూ హక్కుల భరోసా

**- నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో కలెక్టర్ సుమంత్ కుమార్**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం ద్వారా రైతులకు భూములపై పూర్తి హక్కులు, స్పష్టత కల్పించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ స్పష్టం చేశారు. గుడిపాల మండలం వసంతాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా భూముల విస్తీర్ణం, సరిహద్దులు కచ్చితంగా నమోదు చేశాం. దీనివల్ల భవిష్యత్‌లో భూ వివాదాలకు పూర్తిగా చెక్ పడుతుంది అని తెలిపారు. రైతులకు నేరుగా పాస్‌పుస్తకాల అందజేత గ్రామ సభలో అర్హులైన రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు. భూ రికార్డులు సక్రమంగా ఉంటే రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి సులభంగా అందుతుందన్నారు. సందేహాలకు వెంటనే పరిష్కారం గ్రామ సభలో రైతులు తమ భూములకు సంబంధించిన సందేహాలు, అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సంబంధిత అధికారులు సమన్వయంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రతి రైతుకూ తన భూమిపై స్పష్టత ఉండాలి. ఎక్కడైనా లోపాలుంటే వెంటనే సరిదిద్దుతాంఅని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలుకు భూ రికార్డులే ఆధారం ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాలన్నింటికీ భూ రికార్డులు కీలకమని కలెక్టర్ తెలిపారు. రీ-సర్వేతో రైతులకు భద్రతతో పాటు పారదర్శకత పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్, ఎంపీడీవో శిరీష, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



కోట, మేజర్ న్యూస్: మండలంలోని చెందోడు గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం పరిశుభ్రత క్రింద, విద్యానగర్, చెందోడు గ్రామాలలో వీధులను శుభ్రపరచుట, మురుగు కాలువలను శుభ్రపరిచే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు దుస్తులు పంపిణీ చేశారు. ముప్పవరపు వెంకటేశ్వరరావు వారి ముప్పవరపు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎమ్. వి. రావు. ఫౌండేషన్. ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ చేతుల మీదగా చందోడు పంచాయతీలో పనిచేసే పంచా యతీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం.వి రావు. ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలా మోహన్ క ృష?, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్ జి మ ృదుల,గూడలి తెలుగుదేశం పార్టీ నాయకులు బూచి సుబ్రమణ్యం, రాంబాబు, ధనుంజయ పారిశుద్ధ్య కార్మికులు స్థానికులున్నారు.

# నేడు పౌర్ణమి.. గరుడసేవ రద్దు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 3వ తేదీన పౌర?మి గరుడసేవను టిటిడి రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందరరేగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు జరుగుతున్న కారణంగా టీటీడీ పౌర్ణమి గరుడసేవ రద్దు చేసింది.

# విశ్వంలో సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రధానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జీవకోనలోని విశ్వం విద్యా సంస్థల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ సారథ్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి పాల్గొని విశ్వం విద్యా సంస్థల ఉపాధ్యాయులు శిరీష, సరా, హైమవతి, ప్రసన్న కుమారిలకు సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయులను మొమెంటోలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కవయిత్రి మొల్లమాంబ సాహితీ విజ్ఞాన పీఠం చైర్మన్ బీవీ కేశవులు ఉడయార్, రాష్ట్ర మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బీవీ జమున హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు శోభా ప్రభాకర్ రాజ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గౌండం ప్రభాకర్ రాజు హాజరయ్యారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డీఓ



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి ఆకస్మికంగా పరిశీలించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు, తాసిల్దార్ కార్యాలయాన్ని రికార్డు గది, కార్యాలయం భవనాలు ను క్షుణ?ంగా పరిశీలించారు, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా వాకాడు మండలం సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ కలవడం సందరరేగా మొదటిసారి ఆమె రావడం జరిగింది, గతంలో వాకాడు కుమండలంకు గూడూరు రెవిన్యూ డివిజన్ గా ఉంది, తహసీల్దారు సయ్యద్ ఇక్బాల్ కు పలు సూచనలు సలహాలు ఆమె అందజేశారు, ప్రజలకు రెవిన్యూ సమస్యలు లేకుండా చూడాలని తహసిల్దారుకు సూచించారు. ఆమె వెంట తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రఫీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రూరల్ పరిధిలోనీ పోటుపాళెం కూడలి వద్ద 16వ నంబర్ జాతీయ రహదారిపై జరిగిని రోడ్డు ప్రమాదంలో డి రామ్మూర్తి(64) మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ తిరుపతయ్య తెలిపారు. శుక్రవారం ఉదయం చిల్లకూరుకు చెందిన రామ్మూర్తి ఇంటికి బైక్‌పై వెళుతూ పోటుపాళెం కూడలి వద్ద జాతీయ రహదారిని దాటుతున్న సమయంలో చెన్నై నుండి నెల్లూరు వైపు వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిందన్నారు. తీవ్రంగా గాయపడ్డ రామమూర్తిని గూడూరులో ప్రథమ చికిత్స అనంతరం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. వంట మాస్టర్‌గా పని చేస్తున్న రామ్మూర్తి మృతితో ఆ కుటుంబం వీధిన పడిందన్నారు. హెల్మెట్ దరించి ఉంటే ఈ ప్రమాదంలో అంత తీవ్రత ఉండేది కాదని ఇకనైనా వాహనదారులు అర్థం చేసుకొని ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామ అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణకు చర్యలు

**2025-26 ఖరీఫ్ సీజన్‌లో 1,30,350 ఎకరాల్లో సుమారు 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా**

**గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369గా కనీస మద్దతు ధరగా నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వేంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రాష్ట్ర పౌర సరఫరా శాఖ ద్వారా తిరుపతి జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణకు చర్యలు ప్రారంభించడం జరిగిందని ఇందుకు సంబంధించి కనీస మద్దతు ధరలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వేంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లాలో ఖరీఫ్2025-26 ధాన్యం కొనుగోలు ముందస్తు ఏర్పాట్ల సంసిద్ధత పై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా, ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 1,30,350 ఎకరాలలో సుమారు 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, పండించిన చివరి ధాన్యం గింజ వరకు పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. పంట కొనుగోలుకు సంబంధించి గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,389, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,369గా నిర్ణయించినట్లు తెలిపారు. జనవరి మూడవ వారం లోపు ఈ- క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయశాఖ, అగ్రికల్చరల్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ఏ రైతు కూడా ధాన్యం విక్రయించే పరిస్థితి రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ధాన్యం తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గోదాములు, కూలీలు, రవాణా సదుపాయాలు, నాణ్యతా పరీక్షలకు అవసరమైన పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పిఎసిఎస్ సంస్థలను ఆదేశించారు. ధాన్యం సేకరణకు సిబ్బందిని జిల్లా సహకార సంస్థ ద్వారా నియమించుకోవాలని, ఏ దశలోనూ అవాంతరాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు, మార్కెటింగ్ శాఖ, జిల్లా సహకార సంస్థ, రైతు ఉత్పత్తిదారుల సంస్థల నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

**డేటా లాగిన్ తప్పితే చర్యలు తప్పవు...** రోగుల వివరాలు, మందుల పంపిణీకి సంబంధించిన కంప్యూటరైజ్డ్ డేటాను పరిశీలించిన కలెక్టర్, లాగిన్‌లో లోపాలు కనిపిస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రతి రోగి వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు కావాలి. లాగిన్ విషయంలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవుఅని అన్నారు. రోగితో మాట్లాడే విధానం మారాలి. రోగులతో మాట్లాడే తీరు, చికిత్స అందించే విధానం సేవాభావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే వారు ఆర్థికంగా బలహీనులు,వారితో గౌరవంగా మాట్లాడాలి. నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాంఅని స్పష్టం చేశారు. పరిశుభ్రతపై రాజీ లేదు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రతపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా లేకపోతే ప్రజలు నమ్మకం కోల్పోతారు అని పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తాంబాధ్యత మీది, ప్రభుత్వ ఆస్పత్రులకు అవసరమైన మౌలిక వసతులు దశలవారీగా కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలిఅని సూచించారు. అలసత్వానికి తావులేదు విధుల్లో అలసత్వం, హాజరులో నిర్లక్ష్యం, రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే ఎలాంటి సిఫారసులు పనిచేయవని కలెక్టర్ తేల్చిచెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద రాజీ పడే ప్రశ్నే లేదు. అలసత్వం వహిస్తే ఎవరినీ ఉపేక్షించంఅని కఠినంగా హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో చంద్రశేఖర్, సిహెచ్ఓ సూర్యనారాయణ, విజయ్, వెంకటేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రేషన్ కార్డుదారులకు సకాలంలో నిత్యావసరాలు పంపిణీ

**37వ డివిజన్ బీజేపీ ఇంచార్జ్ షణ్ముగం**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు 2వ తేదీ శుక్రవారం ఉదయం 37వ డివిజన్‌లోని రేషన్ షాపుల్లో తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యం, చెక్కర, రూ.20కే గోధుమపిండి పంపిణీ చేయడం జరిగిందని 37వ డివిజన్ బీజేపీ ఇంచార్జ్, బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం తెలిపారు. పర్యావరణ పరిరక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని లబ్ధిదారులకు సూచన చేస్తూ ఖద్దర్ సంచులను పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమ పథకాలను సకాలంలో అందించడంతో పాటు నాణ్యమైన నిత్యవసరాలను ప్రజలకు అందిం చడం జరుగుతుందని తెలిపారు.



# అవార్డు గ్రహీతకు సన్మానం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** కర్ణాటక స్టేట్ సైంటిఫిక్ రీసెర్చ్ కౌన్సిల్ , కర్ణాటక వారు ప్రముఖ విద్యావేత్త, అభ్యుదయ వాది,మాజీ ఉపకులపతి, డాక్టర్ హెచ్.నరసింహయ్య జ్ఞాపకార్థం హెచ్ఎన్ అవార్డు 2025ను ద్రావిడ విశ్వవిద్యాలయంలోని కన్నడ శాఖలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నటువంటి డా.ఎం.ఎస్. దుర్గా ప్రవీణ్ విద్యారంగలో చేసిన సేవకు కర్ణాటక ప్రభుత్వ ఇండస్ట్రీ మినిస్టర్ శరణ బసప్ప దర్శనాపుర ఈ అవార్డును 5 స్టేట్ సైన్స్ కానారేన్స్, యాదగిరి, కర్ణాటక నందు బహుకరించారు. అవార్డు గ్రహీతను డా. ఎమ్ఎస్.దుర్గాప్రవీణ్ ను ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కిరణ్ కుమార్ వారి చాంబర్ నందు ఘనంగా సన్మానించారు. ఉపకులపతి గారు మాట్లాడుతూ అవార్డు ప్రధానం చేసిన వారిని ప్రశంసిస్తూ ఆ సంస్థకు చెందిన డా.హులికల్ నటరాజ్ విద్యా, వైజ్ఞానాన్ని పెంపొం దించే విధంగా ఆయన చేస్తున్నటువంటి సేవలను అభినందించారు.



# ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడుకు ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, సభ్యులు ఈశ్వర్‌నాయక్ ఎస్పీకి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కలిశారు. అనంతరం జిల్లా ఎస్పీకి శ్రీవారి ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**సుపరిపాలన తొలి అడుగులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 32 మంది కార్యకర్తలకు**

**ఎమ్మెల్యే చేతుల ఉత్తమ కార్యకర్త ప్రతిభా అవార్డులు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలంమన టీడీపీకి మాత్రమే సొంతమని టీడీపీ అభ్యున్నతి కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ గుర్తించి తగిన గౌరవం ఇస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన పార్టీ విజయం కోసం, బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలకు సుపరిపాలన - కార్యకర్తల అభినందన సభ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త ప్రతిభా అవార్డులు అందజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి వారి గుర్తింపు నకు పెద్దపీట వేస్తుందని, నియోజకవర్గ వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 32 మంది కార్యకర్తలనుఎమ్మెల్యే, మాజీ ఎంపీ శాలువా కప్పి, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని తెలి పారు. సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యకర్తలు ఇదేసూర్తితో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ పట్ల ఆకర్షితుల య్యే విధంగా కృషి చేయాలన్నారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుదన్ను అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సేవలు అందించిన కార్యకర్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు అభినందిస్తూ ఈ ప్రశంసాపత్రాలు పంపినట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ అంటేనే కార్యకర్తల పార్టీ. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్‌కుమార్ నాయుడు, పెళ్లకూరు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, కురుగొండసొసైటీ అధ్యక్షులు డాక్టర్ దారఅంకయ్య, పోలేరమ్మ దేవస్థానం చైర్మన్ నాన్నబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కట్ట వెంకట రమణారెడ్డి, పసల గంగా ప్రసాద్ టిడిపి నేత పొట్లపూడి రాజేష్ ,దార్ల రాజేంద్ర, అవధానం, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లం ప్రభాకర్‌నాయుడు, అట్ల మల్లికార్జున యాదవ్, సుధీర్, బందిలి లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



## తూపిలి గ్రామంలో ఏపీ రీసర్వే ప్రాజెక్ట్
# భూ పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం తూపిలి గ్రామంలో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ పుస్తకాల కార్యక్రమం జరిగింది. పలువురు రైతులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈనెల 2వ తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని వాకాడు తాసిల్దారు సయ్యద్ ఇక్బాల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, వాకాడు మండల టిడిపి అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి, తూపిలి గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ద్వారకానాథ్ రెడ్డి, చెరువు సంఘం అధ్యక్షులు తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.








# కోడిగిత్తల జోరు... యువత బేజారు

(మొదటి పేజీ తరువాయి)

తిలకించేందు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి గ్రామస్తులు పెద్ద ఎత్తున పశువులను తీసుకువచ్చారు. పశువులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సాహంగా గ్రామ యువకులు పశువులను యువకులపై వదలి పెట్టారు. పశువులను నిలువరించేందుకు యువకులు కొంతఇబ్బంది పడ్డారు. ఈతరుణంలో పలువురి యువకులకు గాయాలైయ్యాయి. కొంత మంది పశువులను నిలువరించి, వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొని విజయ గర్వంతో కేరింతలు కొట్టారు. కొని పశువులు యువకులను తప్పించుకొని పరుగులు పెట్టడంతో పశువుల యాజమానులు పశువులకు జేజేలు చెప్పారు.

**నిలువరించేందుకు విశ్వ ప్రయత్నం...** వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పశువులను నిలువరించేందుకు యువకులు విశ్వ ప్రయత్నం చేశారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకోవాలని ఉత్సాహంతో పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న విలువైన బహుమతులను లాక్కునే ప్రయత్నం చేశారు. అనేక పశువులు యువకులను తోసుకుంటూ ముందుకు పరుగులు పెట్టగా యువకులు సైతం పశువులను వదలకుండా వాటి వెంట పరుగులు తీస్తూ కొన్ని పశువులను నిలువరించగలిగారు. వాటికున్న బహుమతులను లాక్కొని విజయగర్వంతో చిందులు వేశారు.

**పలువురికి గాయాలు....** కొత్తశానంబట్ల గ్రామంలో జరిగిన జల్లికట్టు సంబరాలలో నిలువరించే ప్రయత్నంలో పది మంది యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పలువురు యువకులకు తీవ్రగాయాలైయ్యాయి. దాదాపు 20 మంది యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన యువకులను స్థానిక ఆసుపత్రికి తరలించి గ్రామస్తులు చికిత్స చేయించారు.

**అన్నదానం....** జల్లికట్టు సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అశేష జన వాహినికి గ్రామస్తులు లు అన్నదానం చేశారు. పులిహోరా ప్యాకెట్లను, బిర్యానీ ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను అందజేసి ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు గుర్తింపుగా
# గోపీనాథ్‌కు గౌరవ డాక్టరేట్

**కుప్పం, మేజర్‌న్యూస్:**

40 ఏళ్లుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు ఎంతో సేవ చేసిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత గోపీనాథ్‌కు తమిళనాడులో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమిక్ వారు డాక్టరేట్ అందించడం ప్రజాసేవకు గుర్తింపు లాంటిదని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న గోపీనాథ్ ను శుక్రవారం టీడీపీ నేతలు ఆయన్ను పూలమాల వేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రజాసేవ చేసే ఎంతోమందికి గోపీనాథ్ స్ఫూర్తిగా నిలిచారని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, ఆర్ ఆర్ రవి, వెంకటరరమణ (నాను), మంజునాథ్, అప్పు ముఖేష్, రాజేంద్ర పాల్గొన్నారు.





# కర్ణాటక మద్యం పట్టివేత

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం పోలీస్ సిబ్బంది ఛేజింగ్ చేసి కర్ణాటక మద్యం పట్టుకున్నారు పోలీస్‌లు తెలిపినవివరాలు ప్రకారం పలమనేరు రూరల్ సీఐ ఆదేశాలతో స్టేషన్ సిబ్బంది వాహనాలు తనికీ చేస్తుండగా తమిళనాడుకు చెందిన మహేష్ అతడితో పాటు ఇంకో అతను స్కూటీ వాహనం లో వెళ్తుంగా పోలీస్ సిబ్బంది సుబ్రహ్మణ్యం, వాసు, గణేష్ ఆ వాహనంను ఆపగా అతను ఆపకుండా వేగంగా వెళ్లిపోవడంతో కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం సినిమా పక్కిలో వారిని ఛేజించి పట్టుకొని అందులో తనిఖీ చేయగా కర్ణాటక మద్యం ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసారు.

# ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి, 8 మందికి గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జే టౌన్ సమీపంలో ఆటోను కారు ఢీకొని ఒకరు మృతి చెందారు 8మందికి గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే రామసముద్రం మండలం చంబకూరు సమీపంలోని దిన్నె మీద హరిజన వాడకు చెందిన12 మంది కలిసి ఆటోలో చౌడేపల్లి మండలంలోని నల్ల గంగమ్మ గుడికి ఉదయం బయలుదేరి వెళ్లారు అక్కడ అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో జే టౌన్ సమీపంలో వస్తుండగా పెద్దపంజాణి వైపు నుండి వస్తున్న కారు ఆటోను ఢీకొనడంతో దిన్నిపల్లె హరిజనవాడకు చెందిన ఆటో డ్రైవర్ కదిరప్ప కుమారుడు రెడ్డప్ప(50) అక్కడికక్కడే మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన వెంకటరమణ కుమార్తె రూప(14) లక్ష్మీపతి భార్య గాయత్రి(27) రెడ్డప్ప భార్య నారాయణమ్మ(50) వెంకటరమణ భార్య రాజమ్మ(45) వీరప్ప కుమారుడు నారాయణప్ప (50) నారాయణ కుమారుడు లక్ష్మీపతి(22) శివ కుమారుడు మనోజ్(25) కదిరప్ప(45)లకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 1033కి 108కి సమా చారం అందించారు. సమాచారం అందుకున్న సిబ్బంది క్షతగాత్రులను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.







# అభివృద్ధికి పారదర్శకంగా అనుమతులు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాల పెంపులో భాగంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం వారికి అవసరమైన నైపుణ్యాల పెంపునకు చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లాలో గల పరిశ్రమలకు అవసరమైన శిక్షణ కలిగిన సిబ్బంది నిమిత్తం సంబందిత పరిశ్రమలతో సమన్వయం చేసుకుని, డిఆర్డిఏ, పశు సంవర్ధక శాఖ, మెప్మా, అధికారుల సమన్వయంతో మండల, డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు త్వరితగతిన మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకాల దరఖాస్తులను తక్షణం పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని చెబుతూ, అదేవిధంగా యూనిట్లు కూడా గ్రౌండ్ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కుప్పం, పలమనేరు, వీకోట, ఇతర మండలాలలో పాడి పరిశ్రమ, గ్రానైట్ పరిశ్రమపై ప్రజలు జీవన ప్రమాణాలు పెంచాలని తెలిపారు, నగిరి పవర్లూమ్స్ ఎక్కువగా ఉన్నాయని అక్కడ ప్రజలు అనుసరించి పరిశ్రమల నెలకొల్పడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, పూతలపట్టు నందు ధనరాజు పల్లి నందు పరిశ్రమలు విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

పీఎంఈపి పథకం. పీఎంఈపి పథకం సమీక్ష సందర్భం గా, నెలకు 150 పిఎంఈజిపి యూనిట్లను గ్రౌండింగ్ చేయుటకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, ప్రతి మండలానికి 5 యూనిట్ల చొప్పున పిఎంఈజిపి యూనిట్ల గ్రౌండింగ్ లక్ష్యాన్ని డిఆర్డిఏకు చెందిన ప్రతి ఏపీఎంకు కేటాయించబడింది. పార్ట్నర్షిప్ సమ్మిట్-2025. పార్ట్నర్షిప్ సమ్మిట్-2025లో కుదిరిన ఎంఓయుయూనిట్ల సమీక్షలో, సంబంధిత యూనిట్ హోల్డర్లు వివరమైన ప్రాజెక్ట్ నివేదికను సమర్పించి, రెండు వారాల లోపు ప్రాజెక్ట్ స్థలాన్ని ఖరారు చేయాలని తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**ఎంఓయు యూనిట్ల సమస్యల పరిష్కారం...** ఎంఓయు యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయుటకు డిఐసి జనరల్ మేనేజర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు యూనిట్ హోల్డర్లతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

**అనుమతులు, లైసెన్సుల మంజూరు...** ఎంఓయు యూనిట్లకు సంబంధించి అన్ని అనుమతులు, అనుమోదనలు, లైసెన్సులు నిర్దేశిత ఎస్ఎల్ఏ కాలపరిమితిలో ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని అన్ని లైన్ డిపార్ట్మెంట్లను ఆదేశించారు.

**హ్యాండ్ హోల్డింగ్ సహకారం...** ఎంఓయు యూనిట్ల అమలులో హ్యాండ్ హోల్డింగ్ సేవలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సి ఐ ఐ తిరుపతి ఛాప్టర్ కమిటీకి ప్రతినిధి తెలిపారు

**విద్యుత్ సరఫరా సమస్యలు...** జిల్లా లోని 10 పరిశ్రమల క్లస్టర్లను సందర్శించి, విద్యుత్ అంతరాయ సమస్యలపై పరిశీలన చేసి, తదుపరి సమావేశంలో నివేదిక సమర్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**డీజిల్, పెట్రోల్ ధరల వ్యత్యాసం అంశం...** డీజిల్ పెట్రోల్ ధరల వ్యత్యాసంపై ఐఓసీఎల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు.

**ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ ఏర్పాటు**

ప్రతినిధి మధు చేసిన విజ్ఞప్తి మేరకు, ఒక నెలలోపు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీలను ఏర్పాటు చేయాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సూరిబాబు, జెడ్ ఎం.సుబ్బారావు, ఎల్‌డిఎం హరీష్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఈ ఇస్మాయిల్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, గ్రౌండ్ వాటర్ అధికారి గోవర్ధన్ రెడ్డి, డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్, ఎస్-ఎస్‌సిఐఐ ప్రతినిధి దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్-16లో సాయి విద్యానికేతన్ విద్యార్థి విజయం




గూడూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి అండర్-16 స్థాయి పోటీల్లో విజేతగా నిలిచారు. చెస్ కోచ్ జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అండర్-16 చెస్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాయి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన బి కార్తీక్ మొదటి బహుమతి, భరద్వాజ్ 13వ ర్యాంకు, శివానందం 20వ ర్యాంకు, మునిహర్ష 25వ ర్యాంకు సన్నిత 40 ఒకటవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా చెస్ కాంపిటేషన్లో గెలుపొందిన విద్యార్థులను సాయి విద్య నికేతన్ విద్యాసంస్థల అధినేత బి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా ఆటల పోటీల్లో కూడా పాల్గొంటే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్లకూరు, మేజర్‌న్యూస్: చిల్లకూరు గ్రామంలోని శంకరన్ గిరిజన కాలనీకి చెందిన తిరుమలశెట్టి లక్ష్మమ్మ అంత్యక్రియలకు తానంకి నానాజీ ఆర్థిక సాయం అందచేశారు. శుక్రవారం లక్ష్మమ్మ మృతి చెందగా మట్టి కార్యక్రమాల కోసం మాజీ పెంచలకోన ఆలయ ట్రస్ట్ చైర్మెన్ తానంకి నానాజీ సహకారంతో ఆ కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్మూర్తి , గడ్డం రామకృష?య్య వెంపులూరు శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు పంపిణీ



చిల్లకూరు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని తొణుకుమాల, బల్లవోలు గ్రామాల్లో రైతులకు పట్టాదార్ పాస్పుస్తకాలు పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం గ్రామంల్లో నిర్వహించిన గ్రామ సభల్లో తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తూ నూతన పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 22-ఎ, చుక్కలు, ఇనాం భూముల సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్ యాదవ్, తొణుకుమాల సర్పంచ్ బొమ్మిశ్శ త్రివిక్రమ్, ఉప సర్పంచ్ అరిపినేటి విజయ భాస్కర్, వీఆర్వో శ్రీనివాసులు, ఆర్ ఐ పూర?, బల్లవోలు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చాకర యశ్వంత్, చెరుకూరు పద్మజ, రామిరెడ్డి, వీఆర్ఓ గిరీష్‌చంద్ర సచివాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు : కడ పీడీ వికాస్ మర్మత్

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కడ పిడి వికాస్ మర్మత్ తెలిపారు. కుప్పం మండల పరిధిలోని చెక్కు నత్తంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో పిడి వికాస్ మర్మత్, పిఎంకె ఉడా చైర్మన్ డా. సురేష్ లు పాల్గొన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొదిలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, క్లస్టర్ ఇంచార్జి కన్నన్, వేడి, మురళి, ఇర్ఫాన్, మండల యువత అధ్యక్షులు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## సినిమా చూస్తే తెలుస్తుంది చదువుకున్నోడికి చదువు కున్నోడికి మధ్య వున్న తేడా

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: యువ తారాగణంతో లోబడ్జెట్ తో నిర్మించిన నీలకంఠ చిత్రం సూపర్ గా ఉందని, నేటి విద్యార్థి లోకానికి ఈ చిత్రం కనువిప్పు కలిగిస్తుందని తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ చెప్పారు. తమ మిత్ర బృందం స్థానిక ఆర్ ఆర్ సినిమా థియేటర్ లో ఈ సినిమాను శుక్రవారం తిలకించినట్లు తెలిపారు. ఈ చిత్రం ఇతివృత్తం ఏమిటంటే నేటి సమాజంలో నిజంగా కష్టపడి చదువుకున్నోడు, డబ్బులతో విద్యానుకొని చదువు కొన్నాడు మధ్య వున్న వివక్షతను తెలియజేస్తుందని,చదువుకున్నోడు మీద,చదువు కొన్నోడు పెత్తనం చాలాయిస్తూ డబ్బుతో దేన్నైనా కొనగలం, తాము అన్నింట ప్రథములని గొప్పలు చెప్పుకుంటూ చదువుకున్నోడిని అణడగదొక్కే ప్రయత్నం ను కన్నులకు కట్టినట్టు చిత్రీకరించారని తెలిపారు.




## అంగన్‌వాడీ సేవలపై సమీక్షించిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ కార్యదర్శి శుక్రవారం తిరుపతి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి డి డబ్ల్యు సి డబ్ల్యు ఈవో సి.డి.పి.ఓలు సూపర్‌వైజర్లతో కలిసి కీలక పనితీరు సూచికలపై ఏపీఎల్ఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమైన అంశాల సమీక్ష: సమావేశంలో కార్యదర్శి జిల్లాలోని చిన్నారులు గర్భిణుల ఆరోగ్య స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు పోషకాహార లోప నివారణ: జిల్లాలో పిల్లల్లో ఎదుగుదల లోపం వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం తక్కువ బరువు ఉన్న చిన్నారుల శాతాన్ని తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. గ్రేడ్-1, గ్రేడ్-2 లో ఉన్న పిల్లలకు ప్రత్యేక పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. కౌమార దశ గరభధారణలు జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టాలని, కౌమార దశ గర్భధారణల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పూర్వ ప్రాథమిక విద్య అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య నాణ్యతను పెంచాలని, చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందాలని స్పష్టం చేశారు. డిజిటల్ బోధనా పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని కార్యదర్శి హెచ్చరించారు. క్షేత్రస్థాయి పర్యటనలు: ప్రతి సూపర్‌వైజర్ సి.డి.పి.ఓ తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను నిరంతరం సందర్శించి, పంపిణీ అవుతున్న ఆహార నాణ్యతను తనిఖీ చేయాలి.డేటా అప్‌లోడింగ్: పోషణ్ ట్రాకర్ లో ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలి.వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని రక్తహీనత బాధితులకు తగిన చికిత్స అందేలా చూడాలి అన్నారుఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎస్. వసంత బాయి, జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల సి.డి.పి.ఓలు, సూపర్‌వైజర్లు ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూస్తున్నారు అందుకే పార్టీలో చేరుతున్నారు

- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

-ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలోకి కండువా కప్పుకున చేరిన వైసీపీ కౌన్సిలర్ కొండూరు రామకృష్ణరాజు , మరో 32మంది

నాయుడుపేట, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట మున్సిపాలిటలోని 18వ వార్డు వైసీపీ కౌన్సిలర్ కొండూరు రామకృష్ణరాజు 32మంది కార్యకర్తలతో కలిసి టీడీపీలోకి చేరారు. వారందరికి ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంలు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుపరిపాలన తొలి అడుగులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 32మందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలపరుస్తున్నారని అన్నారు. వైసీపీని ప్రజలు బుద్ధిచెప్పి సీఎం చంద్రబాబుకు పట్టం కట్టినా ఇంకా వైసీపీ నాయకులు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లపై విషప్రచారం చేస్తున్నారన్నారు. కార్యకర్తలే పార్టీకి కొండంత బలమన్నారు. నాయకులు, కార్యకర్తలు చేసిన కృషిని పార్టీ ఎల్లప్పుడూ విస్మరించదన్నారు.



## ఇసుక ట్రాక్టర్లు అరికట్టండి

- తెలుగుదేశం నేత గాలి మురలి నాయుడు

తొట్టంబేడు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువ కొనతనేరి గ్రామానికి చెందిన కోవి శశిధర్ ఎండేపల్లి, జగదీష్‌లు ఇద్దరు స్నేహితులు పనుల నిమిత్తం డిసెంబర్ 31 వతేదీ శ్రీకాళహస్తికి వెళుతుండగా శ్రీకాళహస్తి నుంచి కనపర్తి వైపు ఇసుక కోసం వస్తూ శేషమ నాయుడు కండ్రిగ, అరుంధతి వాడనందు మద్యంతాగిన ట్రాక్టర్ డ్రైవర్ వారిద్దరిని అదుపుతప్పి వాహనాన్ని కంట్రోల్ చేయకపోవడంతో వారిద్దరు యువకులు ఎగిరి మల్లె తోటలో పడడం జరిగింది. చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు కాపాడి అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో కనపర్తి రోడ్డు అంతా ట్రాఫిక్ జామ్ అవడంతో, వారిని కొనతనేరి గ్రామానికి చెందినవారు విషయం తెలుసుకొని ఏరియా హాస్పిటల్‌లో చేనపర్తి రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో నిరంతరం స్కూలుకు వెళ్లే విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆటో వారు, ఇటుక రాయి ట్రాక్టర్లు, మెటల్ లారీలు వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య తయారైందని ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని పోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి చొరవ చేసుకుని రోడ్డును ఆధునీకరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలను నడిపే వారిని అరికట్టాలని కోరారు. తిరుపతిలమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఇద్దరి యువకులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురలి నాయుడు పరామర్శించి, వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ద్వారా సహాయం అందజేస్తామని భరోసా కల్పించారు.



## ముదిరాజ్ సంఘం ప్రజా పతినిధులకు సన్మానం

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సరోజినీదేవి కళ్యాణ మండపంలో వివిధ పదవులు పొందిన ముదిరాజ్ సంఘం నాయకులకు కార్యకర్తలకు ఘనంగా సన్మానం జరిగింది. తెలుగుదేశం నాయకుడు, ముదిరాజ్ సంఘం నేత ఆకుల గురుమూర్తి గురుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. తిరుపతి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమణయ్య, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లారి.బత్తినయ్య, తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భీమాల.భాస్కర్, తొట్టంబేడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు. బాలసుబ్రమణ్యం, కట్టపుట్టాలమ్మ చైర్మన్ పాడి.రాజేంద్ర, రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్యదర్శి అల్లిపూడి. వెంకటేశ్వర్లు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సామ.అంకయ్య, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ కూనాటి.నాగరాజు, అఖిల భారతీయ కూలీ ముదిరాజ్ తిరుపతి చైర్మన్ కుర్రకాల్వ వేణు, వడమాలపేట మండల వీఆర్వోల సంఘం ప్రెసిడెంట్ పి.చంద్రబాబు, ఏపీ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు స్టేట్ డైరెక్టర్ తేరని.జయరాం రెడ్డి,రేణిగుంట మండల టీఎన్టీయుసి అధ్యక్షులు కుట్రపాక.శీను మొదలైన నాయకులకు ముదిరాజ్ సంఘం తరపున పూలమాలలు వేసి దుశ్శాలువలతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.



## పుణ్య సముద్రంలో రీ సర్వేకు భూమి పూజ

తవణంపల్లి మేజర్‌న్యూస్: మండలంలోని పుణ్యసముద్రం గ్రామంలో తహసిల్దార్ ఎస్ మాధవ రాజు రెవిన్యూ సిబ్బంది రైతులు ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి పుణ్య సముద్రంలో రీ సర్వేకు భూమిపూజనిర్వహించారు. అదేవిధంగా దిగువ మాఘం లో పట్టాదారు పాస్ పుస్తకం పంపిణీ చేశారు మొత్తం పట్టాదారు పాసు పుస్తకాలు 321గాను 50 పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ మాధవరాజు, సర్వేర్ మురళి, ఎంఆర్ఐ జీవన్, వీఆర్ఓ వెంకట ముని కుమార్, ఎంపీటీసీ, సర్పంచ్ గోపి, వైస్ సర్పంచ్ శ్రీధర్ నాయుడు, వీఆర్ఓ వెంకటరమణ, వీఆర్ఏ మోహన్, రెవెన్యూ సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.



## వందరోజుల ప్రణాళిక సమర్థవంతంగా అమలు చేయాలి

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీడీవో బాలాజీ ఉపాధ్యాయులకు సూచించారు. రాయలపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి,పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చదువులో రాణించాలంటే ఏకాగ్రత, సాధన ముఖ్యమని,నిరంతర అధ్యయనం, అభ్యసనం విద్యార్థులకు తప్పనిసరన్నారు. 129 మంది విద్యార్థులకు కాను 12 మంది విద్యార్థులు గైర్హాజరీ లో ఉన్నట్టు హెడ్మాస్టర్ అన్నపూర? తెలిపారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ఏకాగ్రత కనపరచాలని, క్రమశిక్షణతో పట్టుదలతో చదవడం ముఖ్యం అని ఎంపీడీవో విద్యార్థులకు సూచించారు. మండలంలోని జిల్లా ప్రజా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక అధికారులు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని ఈ సందర్భంగా ఎంపీడీవో బాలాజీ తెలిపారు.



# కార్యకర్తలకు గుర్తింపు తెచ్చిన పార్టీ తెదేపానే

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- "ఉత్తమ కార్యకర్త సర్టిఫికెట్ల" ప్రధానం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కార్యకర్తలకు గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా దర్బార్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఉత్తమంగా పనిచేసిన కార్యకర్తలకు "ఉత్తమ కార్యకర్త" సర్టిఫికెట్లను ఎమ్మెల్యే ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో కృషిచేసిన ప్రతి కార్యకర్తలు, నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా మొత్తం 56 మందికి "ఉత్తమ కార్యకర్త" సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ జెడ్పిటిసి బాలాజీ నాయుడు, మాజీ ఎంపీపీ దీపశ్రీ, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, రఘు, ప్రతాప్ నాయుడు, వెంకటేష్ యాదవ్, అనురాధ, మోహన్ రాజ్, శ్యామ్, కాజూరు బాలాజీ, మంజూష్, రాజశేఖర్, నీరజాక్షులు నాయుడు, బాలసుబ్రహ్మణ్య యాదవ్, క్లస్టర్, డివిజన్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రధాన, అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఈఓలచే ఎస్టీయు డైరీ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తిరుపతి అర్బన్ మండలం విద్యాశాఖ అధికారులు బాలాజీ, భాస్కర్ నాయక్ ఎస్టీయు 2026 నూతన సంవత్సర డైరీలు క్యాలండర్లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్ నాయక్, మనోహర్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు సమస్యలు లేకుండా చూడాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంఈఓలు మండల ఉపాధ్యాయులకు సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలలో కనీస సామర్థ్యాలను పెంచే విధంగా, 75 డేస్, పదవ తరగతి 100 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతం చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మునిక ృష్ణమనాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు వాసు, రాష్ట్ర మహిళా కన్వీనర్ రేణుకదేవి, జిల్లా మహిళా కన్వీనర్ ద్రాక్షాయని, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జగన్నాథం, తిరుపతి డివిజనల్ కన్వీనర్ బిక్కా మురళి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మురళీక ృష్ణ, మండల అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు రమేష్ నాయక్, మనోహర్, వాసు, మండల నాయకులు షణ్ముగరావు, మహేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను చిత్తూరు జిల్లా డి ఐ ఈ ఓ రఘుపతి ఆవిష్కరించారు. శుక్రవారం నాన్ టీచింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మాధవ నివాస్, ఉపాధ్యక్షుడు నజీర్ ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ స్టాఫ్ జిల్లా డి ఐ ఈ ఓ రఘుపతి ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో భాగంగా నూతన సంవత్సర క్యాలెండర్ను డి ఐ ఈ ఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హరిక ృష్ణ,కార్య నిర్వాహ కార్యదర్శి మునిశంకర్ రెడ్డి ఉపాధ్యక్షులు చరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి రాగ దీప్తి మాజీ అధ్యక్షుడు మాధవరావు, కమిటీ సభ్యులు హేమంత్, రాజేష్, వంశీ, పార్వతి, ఉత్తమన్,దేవికరాణి, శ్రీనివాసులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 10 నుంచి సంక్రాంతి సెలవులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీవరకు సంక్రాంతి సెలవులు ఇవ్వడం జరిగిందని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేదీ తిరిగి పాఠశాలలు యధావిధిగా ప్రారంభం అవుతాయని తెలియజేశారు. అన్ని పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మీ భూమి - మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని బెగ్గిలపల్లి పంచాయతీలో శుక్రవారం భూపట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ జీఎం రాజు పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రజల భూములను తన సొంత భూములు అనుకుని ఆయన పార్టీ ముద్ర, ఆయన బొమ్మను ముద్రించి పార్టీ కరపత్రం లాగా పాస్ పుస్తకాలను పంచడం జరిగిందన్నారు. వాటి వలన ఎంతో మంది రైతుల అయోమయానికి లోనై అవి తమ భూములేనా అని కొంతమంది భూపట్టాదారు పాస్ పుస్తకాలు కూడా తీసుకోకుండా ఉన్నారని. వాటన్నిటికీ శుభం పలుకుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ప్రతి ఒక్క రైతుకు రాజముద్రలతో ఉన్నటువంటి పట్టాదారు పాసుపుస్తకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ చర్య వలన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా చర్యలు తీసుకుని రైతులకు పాసు పుస్తకాలు అందించడంతో రైతులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## రైతులు అజోస్పైరిలం వాడకాన్ని అలవాటు చేసుకోవాలి




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులు జీవన ఎరువులు అయినటువంటి అజో స్పైరిలం వాడకాన్ని అలవాటు చేసుకోవాలని కె.వి. కె డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామక ృష్ణ తెలిపారు. వెదురుకుప్పం మండలం వేణుగోపాలపురంలో వెదురు కుప్పం మండల వ్యవసాయ అధికారిని వనిత ఆధ్వర్యంలో రైతుల ను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు పెరటి తోటల పెంపకానికి అవసరమైనటువంటి కూరగాయ విత్తనాలు మరియు యూరియా ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువు అయిన అజో స్పైరిలం రైతులకు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులు అధిక మోతాదులో యూరియాను వాడుకోకుండా భూసార పరీక్షలను అనుసరించి కావలసిన మోతాదులను మాత్రమే వాడుకోవాలని సూచించారు. అజో స్పైరిలం వాడే పద్ధతులను రైతుల పొలాల్లో రైతులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ ప్రసన్న, మండల వ్యవసాయ అధికారిని వనిత, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రవి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం! ఎస్సీ వృద్ధ కుటుంబానికి తీవ్ర అన్యాయం

- జీరో రావాల్సిన కరెంట్ బిల్ రూ.5,000



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని గొల్ల చీమలపల్లి పంచాయతీ, గొల్ల చీమలపల్లి గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ కులానికి చెందిన వ ృద్ధుడు కే. రామన్న (65) తీవ్రంగా నష్టపోయాడు. ప్రభుత్వం ఎస్సీ కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా కల్పిస్తుండగా, రామన్న ఆధార్ కార్డుపై ఏకంగా మూడు విద్యుత్ మీటర్లు నమోదు కావడం వల్ల రూ.5,000లకు పైగా కరెంట్ బిల్ రావడం తీవ్ర కలకలం రేపుతోంది. రామన్నతో పాటు ఆయన భార్య ఇద్దరూ వ ృద్ధులే కావడంతో జీవనోపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫ్రీ కరెంట్ రావాల్సిన పరిస్థితిలో భారీ బిల్ రావడంతో వారు మానసికంగా కుంగిపోయారు. ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ అధికారుల ద ృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన లేకపోవడం పట్ల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రామన్నకు న్యాయం చేయాలని, తప్పుగా వచ్చిన విద్యుత్ బిల్లును పూర్తిగా మాఫీ చేసి ఎస్సీ వ ృద్ధ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## పాలిటెక్నిక్ అర్హత పరీక్షకు ఉచిత శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఐటీఐ రెండు సంవత్సరాల కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో డైరెక్టర్ గా 2వ సంవత్సరంలో చేరేందుకు నిర్వహించే అర్హత పరీక్షకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ పి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు తమ ధ ృవపత్రాలతో పాటు ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈనెల 5వ తేదీలోపు పద్మావతి పురంలోని ఐటీఐ కళాశాలల్లో హాజరు కావాలని సూచించారు. ఈనెల 5వ తేదీ నుంచి వచ్చేనెల 4వ తేదీవరకు ప్రత్యేక ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 8500021856, 9573860659 నంబర్లను సంప్రదించాలని కోరారు.



## ఎమ్మెల్యే చేతుల మీదు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు

**ఓజిలి, మేజర్ న్యూస్:**అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్ష అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన పరిపాలన కార్యకర్తల అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాఓజిలి మండలం లోనిసగుటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆ బెల్లం ప్రభాకర్ నాయుడుకు ఉత్తమ కార్యకర్త ప్రతిభా అవార్డు అందుకున్నారు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి,వారి గుర్తింపునకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడని అన్నారు.సుపరిపాలన అందించడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం అన్నారు.అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన గుర్తింపు,ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యకర్తల కష్టాన్ని గుర్తించి గౌరవించడం మన బాధ్యత" అని స్పష్టం చేశారు. ప్రభాకర్ నాయుడు కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, కురుకుండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం.. ప్రస్తుతం అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు

- తెలుగుదేశం పార్టీ మహిళా నేత సుమతి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కైలాసగిరి కాలనీ మునిసిపల్ ప్రాథమిక పాఠశాల గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేకుండా పాఠశాల దుస్థితిలో కొనసాగింది. నాడు-నేడు అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసినా, ఆ పథకం ఈ పాఠశాలకు మాత్రం కాగితాలకే పరిమితమైంది అని శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ మహిళా నేత అల్లం సుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం సమయంలో పాఠశాల అభివ ృద్ధికి భారీగా నిధులు మంజూరు చేశారు, ఆ నిధులను పక్కదారి మళ్లించి వాటిని సరైన విధంగా వినియోగించకపోవడం, పనులను మధ్యలో ఆపేయ డంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో పాఠశాలలో కేవలం 65 మంది విద్యార్థులు ఉండగా, తగిన మౌలిక వసతులు లేమి కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పాఠశాలలకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిస్థితి పూర్తిగా మారింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్ధాంత రంగా ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, పాఠశాల అభివ ృద్ధిని వేగవంతం చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన బాత్రూమ్స్, తాగునీరు, అధ్వానంగా ఉన్న పాఠశాల ముందర భాగంలో గ్రావెల్ మట్టితో సుందరంగా తీర్చిదిద్ది రోడ్డు వసతి కల్పించారు ఇతర మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాల అభివ ృద్ధికి క ృషి చేయడంతో ప్రస్తుతం విద్యార్థులు సంఖ్య వందకు 100 కు పెరిగింది. ఇది ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధికి ప్రత్యక్ష నిదర్శనంగా కనిపిస్తోంది.

# ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : ప్రిన్సిపల్ జయంతి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విద్యలో రాణించినట్లే క్రీడల్లో సైతం రాణించాలని అప్పుడే వారికి మానసికల్లోసం కలుగుతుందని కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం బాలాజీ కాలనీ బ్రాంచ్ ప్రిన్సిపల్ జయంతి పేర్కొన్నారు. శుక్రవారం కేశవరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సబ్ జోనల్, జోనల్, జిల్లాస్థాయి లో నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెడల్, విజయోత్సవ కప్పులను అందించారు. ప్రిన్సిపల్ జయంతి మాట్లాడుతూ విద్యార్థులు రాణించినట్లే క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కూడా రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతీలు సాధించి పెట్టవచ్చును అని అన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థి దశ నుండే అలవరుచుకోవాలని అన్నారు. క్రీడలకు స్త్రీ, పురుష అనే తేడా ఉండదని ఎవరైనా కూడా వారు అనుకున్న క్రీడల్లో రాణించ వచ్చునని అన్నారు. తమ విద్యాసంస్థల అధినేత కేశవరెడ్డి విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రీడల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తమ పాఠశాలలో క్రీడల్లో కూడా తర్ఫీదు ఇవ్వడం జరుగుతోందని అన్నారు. తమ విద్యాసంస్థలకు సంబంధించిన అనేక మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో సైతం పాల్గొని ఉన్నారని ఇకపై కూడా తమ పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే తమ బ్రాంచ్‌లో విద్యార్థులకు క్రీడల్లో మంచి శిక్షణను అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను అందుకు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సైతం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్, శ్రీకాంత్, కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, రూపేష్‌తో పాటు ఉపాధ్యాయులు పద్మజ, చంద్రకళ, హసీనా, ముంతాజ్, వెంకటేష్, యోగానంద్, ఫాతిమా పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు 8వరకు పూర్తిస్థాయిలో సర్వదర్శనం

(మొదటిపేజీ తరువాయి)



క్యూ కాంప్లెక్స్‌లను శుక్రవారం ఉదయం అదనపు ఈవో అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అదనపు ఈవో మాట్లాడుతూ, వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే భక్తులకు నాలుగో రోజైన శుక్రవారం నుండి 8వ తేదీ వరకు పూర్తిగా సర్వదర్శనానికి కేటాయించినట్లు తెలిపారు. జనవరి 1వ తేదీ సాయంత్రం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు వస్తున్నారని, జనవరి 1వ తేదీ రాత్రి నుండి సర్వదర్శనం భక్తులను వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించినట్లు చెప్పారు. శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసిందని తెలియజేశారు. టిటిడిలోని అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. క్యూ లైన్‌లలో వేచి ఉండే భక్తులకు అన్నప్రసాదాలు,



తాగునీరు, పాలు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. అధిక రద్దీ దృష్ట్యా భక్తులు అధికారుల సూచనలను గమనిస్తూ స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనాన్ని సంయమనం పాటిస్తూ చేసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్ర అభిషేకాలు - ఈఓ టి బాపిరెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం సందరరేగా శ్రీకాళహస్తీశ్వర స్వామికి ఆరుద్ర అభిషేకం, నటరాజ స్వామి పుర వీధులు ఉత్సవం రాత్రి ఆరికట్ల ఉత్సవాలు జరుగుతాయి అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి టి.బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 3 గంటలకు పురవీధుల లో జేగంట పంపుట కార్యక్రమం ఉంటుంది. 3.30 గంటలకు ఆలయ మంగళ వాయిద్యములు జరుగుతాయి. 4గంటలకు గోపూజ, తిరుమంజనం, సుప్రభాతం, తిరుప్పావై కార్యక్రమాలు ఉంటాయి. 4.30 గంటలకు ప్రధమ కాల అభిషేకం, 5.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లు గర్భాలయం నందు సంకల్పం కార్యక్రమం ఉంటుంది. 6 గంటలకు లింగోధ్భవం కాల, పిష్టి లింగఅభిషేకం స్వామికి మాత్రమే చెయ్యడం జరుగుతుంది. 7 గంటలకు నటరాజ స్వామి వార్లకు అభిషేకం చేస్తారు. 7.30 గంటలకు పరివార దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు. 9 గంటలకు శ్రీ నటరాజ స్వామి వార్ల గ్రామోత్సవం. 10.10 గంటలకు పురవీధుల లో గొబ్బి ఉత్సవం జరుగుతుంది. 10.30 గంటలకు ద్వితీయ కాల ఉష్ణోదక అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు తృతీయ మూడవ కాల అభిషేకం చేస్తారు. సాయంత్రం 5 గంటలకు ప్రదోషకాల అభిషేకం చేస్తారు. రాత్రి 8 గంటలకు ఆరికట్ల ఉత్సవం జరుగుతుంది. 9.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల పురవీధులు ఉత్సవం జరుగుతుందని తెలిపారు.

# పిల్లలు మోటార్ సైకిల్ నడపడం నేరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 16ఏళ్ల లోపు పిల్లలు మోటర్ సైకిల్ నడపడం చట్టరీత్యా నేరమని మోటార్ వాహనాల తనిఖీ అధికారి కె.అతిక నాజ్ తెలియజేశారు. 37వ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్‌జిఎస్, ఎస్‌వి ఓరియంటల్ హైస్కూల్‌లోని 9,10వ తరగతి విద్యార్థులకు మోటార్ వాహనాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పదహారు



సంవత్సరాల లోపు పిల్లలు గేర్ లేని ద్విచక్ర వాహనాలు సైతం నడుపడం చట్టరీత్యా నేరమని, శిరస్త్రాణం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. రహదారి భద్రత ట్రాఫిక్ సిగ్నల్స్, హెచ్చరిక సంకేతాల గురించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రహదారి భద్రత వైద్యురాలు డాక్టర్.పూజ, ఉపాధ్యాయ వాణి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు, మానవ ప్రాణరక్షణ విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేపట్టాలి

## టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడి అనుబంధ ఆలయాల్లో క్రమేణా భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, అందుకు అనుగుణంగా మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం టిటిడి పరిపాలనా భవనంలోని ఈఓ ఛాంబర్‌లో తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయానికి విచ్చేసే దివ్యాంగ భక్తులు సౌకర్యంగా రాకపోకలు సాగించేందుకు చెక్క బల్లలతో బల్లపరుపు (వుడెన్ ర్యాంప్)ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సెల్ ఫోన్, లగేజీ కౌంటర్లు, తాగునీరు తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇప్పటికే ఉన్న మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు చంటి పిల్లలకు తల్లులు సౌకర్యవంతంగా పాలిచ్చేందుకు ప్రత్యేక క్యాబిన్లను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు వచ్చే రాకపోకలకు అనుగుణంగా క్యూలైన్లు, భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఆలయ ప్రవేశ ద్వారం వద్ద లోహాలను గుర్తించే భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు.శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో భక్తి భావం మరింత ఉట్టిపడేలా పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచడంతో పాటు మెరుగైన విద్యుత్ కాంతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా లీకేజీలు ఉంటే అరికట్టాలని, నార్త్ మాడ, సౌత్ మాడ వీధుల్లో డ్రైనేజీ సక్రమంగా ఉండేలా తిరుపతి కార్పొరేషన్ అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయ మహా రథంకు సంబంధించి బీహెచ్ ఈఎల్ అధికారులతో సంప్రదించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. స్వామి వారు విహరించే వాహనాలు, తండ్లను ఎప్పటికప్పుడు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలన్నారు. తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం భక్తులు టిటిడి అనుబంధ ఆలయాలను అధిక సంఖ్యలో దర్శించుకుంటున్నారని, ఈ నేపథ్యంలో భక్తులకు మరింత మెరుగైన ఏర్పాట్లు చేపట్టేలా సంబంధిత ఆలయాల అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అనుబంధ ఆలయాలలో భక్తుల రద్దీకి తగ్గట్లు అవసరమైన పార్కింగ్ , మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఈఓ వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, చీఫ్ ఇంజనీర్ టి.వి. సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కపిలేశ్వరాలయంలో ముగిసిన తెప్పోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఐదు రోజుల పాటు జరిగిన తెప్పోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. చివరిరోజు రాత్రి చండికేశ్వర స్వామివారు, చంద్రశేఖరస్వామి వారు తెప్పలపై తొమ్మిది చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిచ్చారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.





ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# బ్రహ్మం చౌదరి నాయకత్వం స్ఫూర్తిదాయకం

## - తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేసే ప్రజాహిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రతిపక్షాలు అనైతిక చర్యలకు ఎప్పటికప్పుడు సరైన పద్ధతిలో సమాధానం చెప్పే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరి నాయకత్వం స్ఫూర్తిదాయకమని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయబోతున్న బ్రహ్మం చౌదరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు అందజేసి, చిత్రపటాన్ని అందిస్తూ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ తనకు అప్పగించిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అంకితభావంతో పనిచేసే క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీ సైనికుడు బ్రహ్మం చౌదరి అని, చంద్రబాబు నాయుడు గారు మరియు లోకేష్ గారి ఆలోచనా సరళికి అనుగుణంగా, చిత్తశుద్ధితో పని చేయడం బ్రహ్మం చౌదరికి ఉన్న గొప్ప లక్షణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు రాగల ఆనంద్ గౌడ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, కృష్ణమూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం



**కుప్పం,మేజర్ న్యూస్:** పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కుప్పం ప్యాలేస్ రోడ్ నందుబిఆర్ డి ఆర్థో & ఇఎన్ టి క్లినిక్ ను ప్రారంభించడం జరిగిందని డాక్టర్ బి ఆర్ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కుప్పం పట్టణంలోని ప్యాలెస్ రోడ్డు నందు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్లినిక్ నందు సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. లోకేష్ గౌడ ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతులకు సంబందించిన (ఇ ఎన్ టి) సర్జన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ క్లినిక్ ప్రారంభోత్సవ సందర్భంగా ఉచిత ఆర్థో & ఫిజియో థెరపీ వైద్య శిబిరం ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ క్యాంపు కి వచ్చిన వారికి బిపి, షుగర్ పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ క్లినిక్ నందు ల్యాబ్ సౌకర్యం, డిజిటల్ ఎక్స్ - రే అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. అంతేకాకుండా ఆర్థోపెడిక్, చెవి, ముక్కు, గొంతుల వైద్య వైభాగం నందు డా. ఎన్టీఆర్ వైద్య సేవ, ఇ హెచ్ ఎస్ స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్యంను తక్కువ ధరలకే అందించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# టిటిడి అడిషనల్ ఈఓను కలిసిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం నాయకులు



**తిరుమల మేజర్ న్యూస్,** తిరుమల తిరుపతి దేవస్థానం అడిషనల్ కార్యనిర్వహానాఅధికారి వెంకయ్య చౌదరిని శుక్రవారం తిరుమల లో అదనపు ఈఓ కార్యాలయంలో తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెనేని హరిబాబు, సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ అరవ జయపాల్, కార్యనిర్వాహకులు గల్లా మహేష్, రాజేష్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాత్రికేయులకు, వారి కుటుంబ సభ్యులకు గతంలో లేని విదంగా వైకుంఠ ద్వాదశి రోజున నేరుగా స్వామి వారి దర్శనం చేయించడాన్ని సంతోషంతో అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## 16 సంవత్సరాల లోపు పిల్లలు మోటార్ సైకిల్ నడపడం చట్ట రిత్యా నేరం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** పదహారు సంవత్సరాల లోపు పిల్లలు మోటార్ సైకిల్ నడుపడం చట్టరీత్యా నేరమని మోటార్ వాహనాల తనిఖీ అధికారి, తిరుపతి కె. అతిక నాజ్ పేర్కొన్నారు. శుక్రవారం 37 వ రహదారి భత్రతా మాసోత్సవాల సందర్భంగా స్థానిక ఎస్ జి ఎస్ , ఎస్ వి ఓరియంటల్ తిరుమల తిరుపతి దేవస్థానం హై స్కూల్ లోని 9 , 10 వ తరగతి విద్యార్థులకు మోటార్ వాహనాల తనిఖీ అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి మాట్లాడుతూ పదహారు సంవత్సరాల లోపు పిల్లలు గేర్ లేని ద్విచక్ర వాహనాలు సైతం నడుపడం చట్టరీత్యా నేరమని, శిరస్త్రాణం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. రహదారి భద్రత ట్రాఫిక్ సిగ్నల్స్, హెచ్చరిక సంకేతాల గురించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రహదారి భద్రత వైద్యురాలు డాక్టర్.పూజ వాణి ఉపాధ్యాయ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు, మానవ ప్రాణ రక్షణ విలువలను తెలియచేసారు. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం చంద్రయ్య , సిబ్బంది, వే ఫౌండేషన్ అంకయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిం సొసైటీ నుంచి సెన్సార్ సభ్యుని ఎన్నుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తిరుపతి ఫిలిం సొసైటీ నుంచి ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యునిగా ఎంపిక చేయాలని ఎలమంచిలి ప్రవీణ్ ఆకాంక్షించారు. ఎస్బిఐ కాలనీలోని ఫిలిమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి అందరికీ పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, అధ్యక్షులు వై యస్ బాబును ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఫిలిం సొసైటీ కార్యవర్గం సభ్యులు సమయాన్ని ఆర్థిక వనరులను ప్రజలకు ఆహ్లాదకరమైన సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సి.ఆర్.శేషగిరిరావు, కోశాధికారి బుచ్చిబాబు, కాసారం హరీష్ పాల్గొన్నారు.

# రేషన్ షాపులో కిలో రూ.20తో గోధుమ పిండి పంపిణీ

## గోధుమ పిండి పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్



**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద రేషన్ షాపుల ద్వారా కిలో 20 రూపాయలతో గోధుమ పిండి పంపిణీ చేస్తున్నదని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి పట్టణం గిరిపురంకు చెందిన ఎఫ్ పి షాపు నెం 09 నందు సబ్సిడీ గోధుమ పిండిని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గల 26 జిల్లాల్లో సబ్సిడీ కింద కిలో రూ.20తో గోధుమ పిండి పంపిణీ చేయడానికి నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతి పట్టణానికి 50 టన్నుల గోధుమ పిండి సరఫరా చేసిందని తెలిపారు. తిరుపతి పట్టణంలో గల 102 రేషన్ షాపుల పరిధిలో ఉన్న 62 వేల రేషన్ కార్డుదారులకు ఈ గోధుమ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# ఆర్టీసీ డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ సమీపంలో ఉన్న ఏపిఎస్.ఆర్టీసి ' డిపో గ్యారేజీలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను జనవరి 1 తేది నుండి 31 వరకు నిర్వహించేందుకు డిపో మేనేజర్ బి 'కళ,ఆధర్యంలో శుక్రవారం హట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. అనిల్ కుమార్, విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతతో పరివర్తనం ' అనే అంశంపై అవగాహన కల్పించారు.. అంతే కాకుండా వాహనాలు నడిపే




సమయంలో మధ్యం సేవించకూడదని అదే విధంగా డ్రైవింగ్ చేసే సమయంలో పోన్ వినియోగం సరైనది కాదని సూచించారు. అంతే కాకుండా వేగ నియంత్రణ పాటించడంతో పాటు డ్యూటి ఎక్కే ముందు వాహనాల యొక్క భద్రతా పరిశీలన తప్పనిసరిగా చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెట్ ధరించాల అన్నది భాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేవి నాయుడుకు ఘనమైన సత్కారం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన చిల్లకూరు




ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేవి నాయుడుకి ఘనమైన సత్కారం లభించింది. శ్రీకాళహస్తి పట్టణంలోని హిందూ స్తాన్ మహా సిమెంట్ కంపెనీ ఎస్.కే ఇలియాజ్ బాబు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెడ్డి వారి గురువా రెడ్డిని పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కేవి నాయుడును పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. హృదయ పూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో షఫీ, ఖరీం, ఖాదర్, చౌదరి, దార పాండు పాల్గొన్నారు.

## ఏబిఆర్‌ఎస్‌ఎం క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘ్ 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఇండియన్ కులనరి ఇన్స్టిట్యూట్‌లో నిర్వహించిన జాతీయ చింతన బైఠక్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారత బౌద్ధిక ప్రముఖ్ సునీల్ భాయ్ మెహతా శుక్రవారం



ఆవిష్కరించారు. మెహతా మాట్లాడుతూ భారతదేశంలో గురువుకు పవిత్రమైన స్థానం ఉందని, సమాజం గురువును ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా భావిస్తున్నారన్నారు. నేటి ఆధునిక కాలంలో గురువులు అందరూ నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ఏబిఆర్‌ఎస్‌ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ జీ మాట్లాడుతూ దేశంలో దాదాపు 15 లక్షల మంది సభ్యత్వం కలిగిన ఏబిఆర్‌ఎస్‌ఎం జాతీయ భావాలతో కూడిన పెద్ద అధ్యాపకుల సమూహంగా ఉందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులను భారతీయ సంస్కృతి, ఆచారాలు, సాంప్రదాయాలు, క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం వంటి విలక్షణమైన లక్షణాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దే దానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్‌ఎస్‌ఎం జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ నారాయణ లాల్ గుప్తా, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గీతా బట్, జాతీయ సంఘటన కార్యదర్శి మహేంద్ర కపూర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ జి రాజశేఖర్, కోశాధికారి ప్రొఫెసర్ రాజశేఖర్ ప్రతినిధులు డాక్టర్ బాలసుబ్రమణ్యం, ప్రియ వర్ధన బాబు, డాక్టర్ వెంకటసుబ్బయ్య, డాక్టర్ సంధ్య, డాక్టర్ శ్రీలత, డాక్టర్ మంజునాథ్ పాల్గొన్నారు.

## కోదండరామాలయంలో అష్టోత్తర శతకలశాభిషేకం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో శుక్రవారం తేదీ పౌర్ణమి సందర్భంగా అష్టోత్తర శతకలశాభిషేకం వైభవంగా జరుగనుంది. ఆలయంలో ఉదయం 9 గంటలకు ఈ సేవ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.50 చెల్లించి ఈ సేవలో పాల్గొనవచ్చు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. అక్కడినుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి తీసుకెళ్లి ఆస్థానం చేపడతారు. ఆ తరువాత పుష్కరిణి హారతి నిర్వహిస్తారు.

**జనవరి 4న కల్యాణోత్సవం...** శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో జనవరి 4వ తేదీ స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. శ్రీరామచంద్రమూర్తి జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలుచేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఉత్తరీయం, రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీసీత లక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. అక్కడినుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి తీసుకెళ్లి ఊంజల్‌సేవ చేపడతారు. కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

## రైతుల పక్షపాతి సీయం చంద్రబాబు బాబు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** రైతుల పక్షపాతి సీయం చంద్రబాబు నాయుడు అని టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలంలోని జీలపాటూరు గ్రామం నందు రీ సర్వే చేసిన పొలాల రైతులకు రాజముద్రతో పాస్ బుక్‌ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య చేతుల మీదుగా రైతులకు పాస్‌బుక్‌లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ, స్థానిక సర్పంచ్ కందమూడి శివకుమార్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, నెలవలి సిద్దులయ్య నాయుడు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే





**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మునిసిపల్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే విజయ శ్రీ స్వయంగా స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయుడు అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాగర్ల రాజేంద్ర, ఎంపీడీఓ సురేష్ బాబు, మునిసిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు కందల కృష్ణ రెడ్డి, పసల గంగ ప్రసాద్, రాజేంద్ర, సుధీర్, సుబ్బు, గిరి పాల్గొన్నారు.

## కార్యకర్త తెలుగుదేశం పార్టీకిబలం : ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే చేతుల మీదు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే



డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొ న్నారు. అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్ష అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నలవల విజయశ్రీ అన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాసకళ్యాణ మండపంలో జరిగిన పరిపాలన కార్యకర్తల అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఓజిలి మండలంలోని గ్రద్ద గుంట గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్‌కు ఉత్తమ కార్యకర్త ప్రతిభా అవార్డు అందుకున్నారు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి,వారి గుర్తింపునకు పెద్దపీట వేస్తుం దని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడని అన్నారు. సుపరిపాలన అందించడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం అన్నారు. అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యకర్తల కష్టాన్ని గుర్తించి గౌరవించడం మన బాధ్యత“ అని స్పష్టం చేశారు. దాసరి నిరంజన్‌కుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్‌కుమార్ నాయుడు, కురుకుండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

**70 వేల రూపాయలు నగదు, రెండు బైకులు స్వాధీనం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం శానంబట్ల సమీపంలోని స్వర్ణ ముఖి నది తీరాన పేకాట ఆడుతున్న పలువురు పేకాట రాయుళ్ళను చంద్రగిరి పోలీసులు అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్నారన్న రహస్య సమాచారం మేరకు చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. పెద్ద ఎత్తున పేకాట ఆడుతుండగా పోలీసులను చూసి పలువురు పరుగులు తీశారు. ఏడు మంది పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పేకాట ఆడుతున్న స్థలంలో 70 వేల రూపాయలు నగదు, రెండు బైకులను పోలీసులను స్వాధీనం చేసుకున్నారు.

## కార్యకర్తలే తెలుగుదేశానికి వెన్నుదన్ను

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**ఎమ్మెల్యే చేతుల మీదు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న అట్ల మల్లికార్జున యాదవ్**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ వెన్నుదన్ను అని వారు పార్టీకే అధినేతలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్ష అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నలవల విజయశ్రీ అన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన పరిపాలన కార్యకర్తల అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఓజిలి గ్రామానికి చెందిన మండల అట్ల మల్లికార్జున యాదవ్‌కు ఉత్తమ కార్యకర్త ప్రతిభా అవార్డు అందుకున్నారు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి, వారి గుర్తింపునకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి, ప్రజా



సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడని అన్నారు. సుపరిపాలన అందించడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం అన్నారు. అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన గుర్తింపు,ప్రోత్సాహం ఉంటుంద న్నారు. కార్యకర్తల కష్టాన్ని గుర్తించి గౌరవించడం మన బాధ్యత“ అని స్పష్టం చేశారు. అట్ల మల్లికార్జున్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, కురుకుండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల వసతి గృహానికి భూమి పూజ ఐదు కోట్లతో ఆధునిక వసతుల అకాడమీ నిర్మాణం క్రీడాకారులకు సమగ్ర శిక్షణ కేంద్రంగా అకాడమీ క్రీడాకారులకు రెసిడెన్షియల్ హాస్టల్ ఏర్పాటు

## -శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి ప్రమాణాలతో శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన అకాడమీకి శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పటియాలా తరవాత జాతీయ స్థాయి ప్రమాణాలతో తిరుపతిలో ఆధునిక అకాడమీ నిర్మాణం చేపడుతున్నామన్నారు. క్రీడాకారుల కోసం వెయిట్ లిఫ్టింగ్ హాల్, రెసిడెన్షియల్ వసతి గృహం నిర్మాణం, జూడో, లాన్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్ వంటి ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలకు అవసరమైన సదుపాయాలు కల్పన c5 కోట్ల వ్యయంతో అకాడమీని నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధిని లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ దిశగా దేశంలో క్రీడా శిక్షణకు పేరుగాంచిన పటియాలా తరువాత, తిరుపతిలోనే అత్యాధునిక మౌలిక సదుపాయాలతో సుమారు రూ.5 కోట్ల వ్యయంతో ఈ క్రీడా అకాడమీని నిర్మించనున్నట్లు వివరించారు. ఈ అకాడమీ క్రీడాకారులకు సమగ్ర శిక్షణ అందించే కేంద్రంగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ అకాడమీలో



మొత్తం 200 మంది క్రీడాకారులకు సౌకర్యవంతంగా వసతి కల్పించే రెసిడెన్షియల్ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో 80 మంది క్రీడాకారులకు అనుకూలంగా జాతీయ స్థాయి ప్రమాణాలతో వెయిట్ లిఫ్టింగ్ హాల్‌తో పాటు జిమ్నాస్టిక్స్ హాల్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే 150 మంది క్రీడాకారులు ఒకేసారి సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా విశాలమైన మీటింగ్ హాల్‌ను నిర్మించనున్నారు. అలాగే వెయిట్ లిఫ్టింగ్‌తో పాటు జూడో, లాన్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్ వంటి ఇండోర్ అవుట్‌డోర్ క్రీడలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు, రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఒకే ప్రాంగణంలో అన్నీ క్రీడలకు సంబందించి క్రీడా శిక్షణ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వైట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి, ఒలింపియన్ కరణం మల్లేశ్వరిని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని యువ వైట్ లిఫ్టింగ్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని శాప్ చైర్మన్ ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అత్యాధునిక పరికరాలు, నాణ్యమైన కోచింగ్ అందించడమే ఈ అకాడమీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ అకాడమీ ద్వారా తిరుపతి ప్రాంతం రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఒక ప్రముఖ క్రీడా కేంద్రంగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక యువతతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. క్రీడాకారులు ఇక్కడి సదుపాయాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో శిక్షణ పొందాలని సూచించారు. దీని ద్వారా భవిష్యత్తులో రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని పతకాలు, గౌరవం మరియు గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అకాడమీ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి 2026 జూన్ నాటికి క్రీడాకారులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని శాప్ చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, యువత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీని సందర్శించి, అక్కడి మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించిన కడ పీడీ - పిఎంకె ఉడా చైర్మన్



**కుప్పం,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎస్సీ కాలనీని సందర్శించి, అక్కడి మౌలిక వసతుల పరిస్థితిని కడ పీడీ వికాస్ మర్మత్ – పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు లు పరిశీలించారు. కుప్పం మండల పరిధిలోని చెక్కునతం గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ (ఐఏఎస్) , పిఎంకె ఉడా చైర్మన్ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ , పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు గారు శ్రద్ధగా విని పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామసభ అనంతరం అధికారులు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, అక్కడ విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. అలాగే ఎస్సీ కాలనీని సందర్శించి, అక్కడి మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, మండల యువత అధ్యక్షులు కనకరాజు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం ఎస్ ఎస్ సి 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై దిశానిర్దేశం

**పలమనేరు మేజర్ న్యూస్ రూరల్:** మండలంలోని కొలమసనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ లో బాలల హక్కుల పరిరక్షణ,బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం ా ఆజ టెన్త్ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ.... బాలల మౌలిక హక్కులైన జీవించే హక్కు,విద్య హక్కు,రక్షణ హక్కు,అభివృద్ధి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని,వాటివల్ల బాలల శారీరక,మానసిక, సామాజిక అభివృద్ధి దెబ్బతింటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎస్ ఎస్ సి 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను టెన్త్ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో, నిబద్ధతతో అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతర పర్యవేక్షణతో పాటు మార్గదర్శనం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా బాలలపై ఏ విధమైన వేధింపులు, దుర్వినియోగం లేదా బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ హెల్ప్‌లైన్ 112కు ఫోన్ చేయవచ్చని అవగాహన కల్పించారు. ఈ సేవలు ఉచితమైనవని 24 గంటలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లీలారాణి తో పాటు బాల సుందరం, ఎస్సై



మహ్మద్ యూసుఫ్, ఎంపీడీవో భాస్కర్, సిడిపిఓ ఉమారాణి,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శివశంకర్, సోషల్ వర్కర్ మురళి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి, పాఠశాల హెచ్ఎం ధర్మేంద్ర ఉపాధ్యాయులు ఎం.ఎస్.కె,అంగన్వాడీ సిబ్బంది తదితర శాఖల అధికారులు పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో బాలల హక్కుల పరిరక్షణకు, బాల్య వివాహాల నివారణకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అందరూ కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

## రాజముద్రతో పాసు పుస్తకాల పంపిణీ - ఆర్టిసి వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం



**కుప్పం, మేజర్ న్యూస్:** కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలతో భూ హక్కులకు భరోసా కల్పిస్తున్నామని, రాజకీయ ఫోటోలు తొలగించి, రీ–సర్వే లోపాలు పరిష్కరించి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆర్టిసి వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం పేర్కొన్నారు. రైతుల ఆస్తులపై వ్యక్తుల ఫోటోలను ముద్రించుకోవడం అత్యంత దుర్మార్గమని.. ప్రభుత్వ రాజముద్రతో ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకం అందివ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కుప్పం మండలపరిధిలోని కొత్తపల్లి గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వలన రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అయితే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ చర్యతో ప్రజలకు తమ భూములపై నమ్మకం, భద్రత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం తహసీల్దార్ చిట్టిబాబు,కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. నేడు మండల మీట్‌లి పెళ్లకూరు మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు నేడు మధ్యాహ్నం 03 గంటలకు సాధారణ సర్వ సభ్య సమావేశం జరగనున్నట్లు మండల ఎంపిడిఓ ప్రమీలరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం రుగుతుందన్నారు. అన్ని శాఖల మండల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సమావేసానికి హాజరు కావాలన్నారు. మండలంలోని ఎంపిటిసీలు, జడ్పీటీసీ లు సర్పంచ్ లు,మండల జిల్లా కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

## కంగుంది బౌల్డరింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన పీడీ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని కంగుందిలో ఈనెల 6 నుంచి



10వ తేదీ వరకు జరిగే బౌల్డరింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లను కడ పిడి వికాస్ మర్మత్ శుక్రవారం పరిశీలించారు. ఫెస్టివల్ నిర్వహణకు ఎంపిక చేసిన ప్రదేశం, భద్రతా చర్యలు, రాకపోకల సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. పర్యాటకులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచనలు చేశారు.

## కోట భవిత కేంద్రంలోని దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ



**కోట, మేజర్‌న్యూస్:** కోట భవిత కేంద్రంలోని దివ్యాంగుల పిల్లలకు శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి దారా మస్తానయ్య చేతుల మీదుగా కోట పట్టణానికి చెందిన తన్నీరు రత్నయ్య, సునీత దంపతుల దాత ృత్వంతో దుప్పట్లు పంపిణీ చేశారు. తన్నీరు సునీత పుట్టినరోజు సందరరేగా దివ్యాంగ పిల్లలకు దుప్పట్లు తో పాటు భవిత కేంద్రానికి క్యారంబోర్డు,స్వీట్స్ అందజేసినందుకు అందజేసినందుకు కోట మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం రిసోర్స్ పర్సన్లు ఎంబేటీ కనిష్క, పి పల్లవి, ఫిజియోథెరపీ డాక్టర్ శివకుమార్, దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాకు చెందాల్సిన రేషన్ షాపును మాకు పిప్పించండి

### –అధికారులకు బాధితుడు హేమంత్ కుమార్ విజ్ఞప్తి




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** స్థానిక అశోక్ నగర్ లో ఎస్సీలకు కేటాయించిన రేషన్ షాపు నెంబర్ 43ను తమను పక్కనపెట్టి అగ్ర కులానికి చెందిన వారికి కేటాయించారు. న్యాయంగా తమకు దక్కాల్సిన షాపును తమకు కేటాయించాలని బాధితుడు బి.హేమంత్ కుమార్ అధికారులను వేడుకున్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 42 ఏళ్లుగా తమ బంధువైన జి.మునెమ్మ డీలరుగా వ్యవహరించారు. ఆమెకు సంతానం లేనందున సమీప బంధువైన తనను రేషన్ షాపుకు నామినీగా పెట్టడం జరిగిందన్నారు. ఆమెకు తాను సంరక్షుడిగా ఉంటూ ఆమెకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ వచ్చానన్నారు. అయితే ఆమె 2025 అక్టోబర్ 26వ తేదీ మరణించడం జరిగిందన్నారు. అనంతరం ఆమె పేరుతో ఉన్న రేషన్ షాపును తన పేరుపై మార్చాలని కోరుతూ ఎమ్మార్వోకు, ఆర్డిఓకు దరఖాస్తు చేసుకున్నామన్నారు. తన కుటుంబానికి సదరు రేషన్‌షాపు ఇప్పించి న్యాయం చేయాలని చేతులెత్తి వేడుకున్నారు.